CCPS An AIChE Technology Alliance
Center for Chemical Process Safety
www.aiche.org/ccps

Process Safety Beacon
http://www.aiche.org/CCPS/Publications/Beacon/index.aspx
Messages for Manufacturing Personnel

This issue sponsored by
ioMosaic
www.iomosaic.com

# సెలవులలో కార్యకలాపాలు

November 2013













ప్రోసెస్ ప్లాంట్లలో సెలవు దినములలో ఏమి జరుగుతుంది? చాలా కర్మాగారములు సెలవులలో షట్‌డౌన్ తీసుకోవడంగానీ, ఉత్పత్తి కార్యకలాపాలను తగ్గించుకోవటంగానీ జరుగుతుంది. యంత్రపరికరాలు, ఉత్పత్తిని షట్‌డౌన్ చేసిన లేదా నిలుపుదల చేసినపుడు, ఒకే ప్రమాణంలో ఉండవు. ఒకవేళ కర్మాగారము షట్‌డౌన్ తీసుకున్నా, ప్రమాదభరిత రసాయనాలు స్టోరేజీ ట్యాంక్‌లలోను, ప్రోసెస్ వెసెల్స్ లోను ఉండే అవకాశం ఉంది. షట్‌డౌన్‌లో ఉన్న యంత్రపరికరాలను నిర్వహణత / లేదా బాగుచేసే నిమిత్తం విడివిడిగా వివేవలసిఉంటుంది. నిర్వహణ మరియు కాంట్రాక్టు కార్మికుల సంఖ్య ఆపరేటింగ్ కార్మికుల సంఖ్య కన్నా ఎక్కువ ఉండవచ్చు. సెలవుల అనంతరం ఉత్పత్తి కార్యకలాపాలు పున:ప్రారంభించబడతాయి. కొన్ని సందర్భాలలో షట్‌డౌన్ తరువాత కొన్ని మార్పులతో ఉత్పత్తి ప్రారంభమవుతుంది.

కొన్ని కర్మాగారములు సెలవు దినములలో కూడా పనిచేస్తాయి. అయితే తక్కువ సిబ్బందితో, క్లిష్టమైన పనులను సెలవు దినములలో చేపట్టకుండా ఉంటారు. తద్వారా ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులతో కాలాన్ని గడిపే అవకాశం దొరుకుతుంది. సెలవులలో అనుభవజ్ఞులైన మేనేజర్లు, సాంకేతిక సిబ్బంది – సందేహాలను తీర్చటానికి వీలుగా ఉందురు.

## మీరు ఏమి చెయ్యాలి?

- సెలవులలో ఉత్పత్తి ప్రక్రియలో ప్రమాదాలను గుర్తించండి. ఉత్పత్తి ప్రక్రియలో భద్రతపై దృష్టిపెట్టండి.
- సెలవులను అనుభవిస్తున్నప్పుడు మీ పని షెడ్యూల్‌ను మరవకండి, తగినంత నిద్రపోయి, పనిచేయుటకు వీలుగా మీ కర్మాగారానికి రండి.
- సెలవు దినములలో కూడా మీ కర్మాగారానికి అవసరం అయితే వచ్చేలా అందుబాటులో ఉండండి. మీ బదులుగా వేరొకరిని మీ పనికి అధికకాలం పనిచేయుటకు పంపకండి. అది ఆ కార్మికుడికి నీరసం వచ్చి, అలసటతో పనిచేయాల్సి వస్తుంది, తద్వారా ప్రమాదానికి లేదా గాయానికి ఆస్కారం ఉంటుంది.
- మీ కర్మాగారాన్ని నిలుపుదల చేసిన ప్రోసెస్ కొనసాగుతుందని మరువకండి. ఉదాహరణకు – మొత్తము రిఫ్లక్స్ తో గలిగిన డిస్టిలేషన్ కాలము, పనికివచ్చిన డేటాను నమోదు చేసి, ఈ ప్రక్రియపై ఒక దృష్టి పెట్టండి. ఉత్పత్తి ప్రక్రియలో తేడాలు రాకుండా చర్యలు తీసుకోండి.
- ప్లాంటును సెలవుపై ఆపినా సరే, స్టోరేజ్ ట్యాంకులలో మరియు ప్రోసెస్ వెసెల్స్‌లో ప్రమాద భరిత రసాయనాలు కలిగిఉండవచ్చు.. వాటిని గుర్తించి తగు రీతిన చర్యలు తీసుకోండి.
- సెలవు రోజున మీ కర్మాగారములో ఉత్పత్తి ప్రక్రియలో ఏదైనా తేడాను గమనిస్తే వెంటనే సంబంధిత మేనేజర్‌ను గానీ, ఇంజనీర్‌ను గాని పిలిపించండి. సమస్య పెద్దది అయ్యేవరకు నిరీక్షించకండి. సెలవు అయినా అది వారి బాధ్యతగా గ్రహించండి.
- సెలవు దినములలో నిర్వహణ లేదా ఇన్స్‌పెక్షన్ కాంట్రాక్టు సిబ్బంది విధులలో ఉంటే, వారు సరియైన భద్రతానియమాలతో విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోండి.
- సెలవుల అనంతరం పరికరములు స్టార్టు చేయునపుడు తప్పకుండా భద్రతా నియమాలను తు.చ. తప్పకుండా పాటించండి. యంత్రపరికరాలన్నీ నిర్వహణ అనంతరం సరియైన కండిషన్‌లో ఉన్నది లేనిది చెక్ చేసుకొని, కర్మాగారాన్ని స్టార్ట్‌చేయండి.

**సెలవులను ఆనందంగ గడపవచ్చు, పనిచేసే ప్రదేశంలో భద్రతకు పెద్దపీట వేద్దాం!**

AIChE © 2013. All rights reserved. Reproduction for non-commercial, educational purposes is encouraged. However, reproduction for the purpose of resale by anyone other than CCPS is strictly prohibited. Contact us at ccps_beacon@aiche.org or 646-495-1371.

The Beacon is usually available in Arabic, Afrikaans, Chinese, Czech, Danish, Dutch, English, French, German, Greek, Gujarati, Hebrew, Hindi, Hungarian, Italian, Japanese, Korean, Malay, Marathi, Norwegian, Persian, Polish, Portuguese, Romanian, Russian, Spanish, Swedish, Telugu, Thai, Turkish, and Vietnamese.